


సభ్యత్వాలలో కోటి మైలు రాయి దాటి టీడీపీ

# చరిత్ర సృష్టించింది

- మొదటి రెండుస్థానాల్లో నెల్లూరు నగరం,ఆత్మకూరులు ఉండటం సంతోషం
- ఏపీవక్ఫ్ బోర్డ్ చైర్మన్,నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్అబ్దుల్అజీజ్







**నెల్లూరు,జనవరి 16,(నవభూమి)::** తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలలో కోటి మైలురాయి దాటి తెలుగుదేశం పార్టీ చరిత్ర సృష్టించిందని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్,నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు కోటి దాటడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 1కోటికి పైగా ప్రజలు పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకొని,టీడీపీ పట్ల వారికి ఉన్న విశ్వసనీయత,విధేయతను చూపారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి రెండు స్థానాల్లో నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని నెల్లూరు నగరం,ఆత్మకూరు నియోజకవర్గాలు ఉండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.టిడిపి సభ్యత్వ నమోదు 19వ తేదీ వరకు చేసుకోవచ్చని,ఇంకా ఎవరైనా సభ్యత్వ నమోదు చేసుకోకపోతే నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కలిసిన దెందులూరు జనసేన పార్టీ నాయకులు

**దెందులూరు.జనవరి 16 నవభూమి** జనసేన పార్టీ అధినేత. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు. లక్ష్మి దంపతులు సంక్రాంతి సందర్భంగా పవన్ కళ్యాణ్ ను కలిసి బోకే ను అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



◆ కొఠారు ఆదిశేషు .లక్ష్మీ దంపతులు

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను

# చిత్తశుద్ధితో నిర్వహించాలి

- జిల్లాలో 16 నుంచి ఫిబ్రవరి 15వతేదీ వరకు జాతీయ రహదారి
- భద్రత మాసోత్సవాల యాక్టివిటీలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం జనవరి 16 : నవభూమి** జిల్లాలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పకడ్బందీగా చిత్తశుద్ధితో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు - 2025 పోస్టర్లను, కరపత్రాలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు చాలా ముఖ్యమైనవన్నారు. ప్రమాదాల వల్ల ఒక ప్రాణాన్ని పోగొట్టుకున్నా తిరిగిరాని పరిస్థితి ఉందని, ఇతరుల పొరపాటు వల్ల ప్రాణాలు కోల్పోవచ్చని, దేశంలో జనాభా ఎక్కువ అని, ఉన్న మౌలిక సదుపాయాల్లోనే ఎలా భద్రతగా ఉండవచ్చు అనేదానిపై అందరికీ విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. రహదారి భద్రత కార్యక్రమాలు ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా చేపట్టాలన్నారు. జిల్లాలో జనవరి 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వతేదీ వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల యాక్టివిటీలు చేపట్టాలన్నారు. ఈనెల 17వ తేదీన రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు, డ్రైవింగ్ స్కూల్ ఇన్స్ట్రక్టర్స్, రిటైర్డ్ ఏపీఎస్ఆర్టీసీ సిబ్బందిలతో వాలంటీర్లను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగంతో నడిపే వాహనాలను స్పీడ్ గన్ తో గుర్తించడం, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా వాహనం నడపడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర యాక్టివిటీలను చేపట్టాలన్నారు. ఈనెల 22 నుంచి 23వ తేదీ వరకు జిల్లాలో జాతీయ, రాష్ట్ర రహదారులలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో జాయింట్ ఇన్స్పెక్షన్ చేయడం చేసి అక్కడ తగిన భద్రతా చర్యలు చేపట్టడం చేయాలన్నారు.

అనంతపురం కార్పొరేషన్ పరిధిలో కూడా బ్లాక్ స్పాట్లలో పరిశీలన చేయాలన్నారు. ఈనెల 24వ తేదీన డ్రైవర్లకు హెల్త్ చెకప్ చేయించడం, 25వ తేదీన పలు ఆక్టివిటీలు చేపట్టడం, 26, 27వ తేదీలలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి వాకథాన్ లు నిర్వహించడం, 30, 31వ తేదీలలో బైక్ ర్యాలీలు నిర్వహించడం లాంటి యాక్టివిటీలు చేపట్టాలన్నారు. ఇలా వచ్చే నెల 15వ తేదీ వరకు రహదారి భద్రత మాసోత్సవాలలో పలు యాక్టివిటీలను నిర్వహించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు అధికారులంతా చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, అడిషనల్ ఎస్పీ డివి.రమణమూర్తి, డిటిసి వీర్రాజు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, ఎన్.హెచ్.ఏ.ఐ పిడి తరుణ్ కుమార్, ఆర్టీవోలు లక్ష్మీనారాయణ, రమేష్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, సునీత, రాజగోపాల్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కేఎల్ఎన్ ప్రసాద్, శ్రీనివాసులు, రఘునాథ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఐక్యతతోనే విద్యాభివృద్ధి

### వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ మాజీ ఎంపీ డాక్టర్ పి రవీంద్రబాబు





**దెందులూరు .జనవరి 16 నవభూమి** విద్య తోనే అభివృద్ధి ఐక్యత అవగాహన కలుగుతుందని ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశీర్సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేద్దామని కొవ్వలి గ్రామానికి చెందిన ప్రముఖులు. ప్రస్తుత వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ మాజీ అమలాపురం ఎంపీ డాక్టర్ పి రవీంద్రబాబు అన్నారు. కొవ్వలి కమ్యూనిటీ హాల్ లో అంబేద్కర్ పై శరణం గచ్చామి నాటకాన్ని హైదరాబాద్ అభ్యుదయ అకాడమీ ప్రదర్శన చేశారు పాత్రధారులను ఎమ్మెల్సీ రవీంద్రబాబు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులంతా ఐక్యంగా ఉంటూ ప్రతి ఒక్కరూవిద్య అభ్యసించాలన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలు ఫలితమే నేడు దేశంలో పేద బడుగు బలహీన గిరిజన దళిత మైనారిటీ వర్గాల హక్కుల పరిరక్షణ అభివృద్ధి భద్రత భవిష్యత్తు లభించిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మేధా సంపత్తి దూరదృష్టి భారతీయులందరికీ ముఖ్యంగా దళిత గిరిజన మైనారిటీ పేద బడుగు బలహీన వర్గాలకు వరమన్నారు ఏం చేసినా ఆయన రుణాన్ని తీర్చుకోలేమన్నారు. వేదికపై దెందులూరు మండల వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు జాన్ ఎఫ్రాయిము రాజు కే వెంకటేశ్వరరావు కాటి అర్జున్ గొట్టికల నాగభూషణంఎమ్మెల్సీ కుటుంబ సభ్యులు కొవ్వలి దళిత పెద్దలు గ్రామస్తులు యువత మహిళలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులు యువత అంబేద్కర్ యువసేన సభ్యులు కలిసి ఎమ్మెల్సీ పందుల రవీంద్ర బాబును ఘనంగా సన్మానించారు

# జనసేన జిల్లా నాయకులు స్వర్గీయ డాక్టర్ ముద్దు కూరి సంతాప సభ

### 19న జనసేన జిల్లా నాయకుడు డాక్టర్ మద్దుకూరి చంద్రశేఖర్ పెద్ద కార్యం





**దెందులూరు జనవరి 16 నవభూమి** జనసేన పార్టీని ఏలూరు జిల్లాతో పాటు దెందులూరు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో మరింతగా క్షేత్రస్థాయిలో బలోపేతానికి కృషి చేసిన రిటైర్డ్ ప్రభుత్వ వైద్యులు స్వర్గీయ మద్దుకూరి చంద్రశేఖర్ సంతాప సభ ఈనెల 19వ తేదీన నిర్వహించనున్నారు. పలువురు జిల్లా మరియు రాష్ట్ర. జనసేన పార్టీ నాయకులు దెందులూరు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని ఉన్నారు. దెందులూరు నియోజకవర్గానికి చెందిన వీర మహిళ నాయకురాలు కొఠారు లక్ష్మి తండ్రి. మరియు దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషుకు మామగారైన మద్దుకూరి చంద్రశేఖర్ సంతాప సభ కార్యక్రమానికి. జనసేన నాయకులు మద్దుకూరి చంద్రశేఖర్ సంతాప సభను (పెద్ద కార్యం) ఈనెల 19వ తేదీన ఏలూరు మినీ బైపాస్ లోని క్రాంతి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నామని జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు లక్ష్మీ దంపతులు తెలిపారు. ఈ సంతాప సభ కార్యక్రమానికి తెలుగుదేశం భాజపా జనసేన నాయకులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘననివాళి

- మనిషి అభివృద్ధి ఉపాధ్యాయుని చేతిలోనే ఉంటుంది



**దెందులూరు .జనవరి 16 నవభూమి** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు పల్లె యోహాను చంద్రహాసలు సమాజానికి ఆదర్శప్రాయులని మనిషి ఉన్నది ఉపాధ్యాయుని చేతిలోనే ఉంటుందని దేవాదాయ శాఖ దెందులూరు మండలం పరిపాలన అధికారి ఎస్ నెహ్రూ.సాల్వేషన్ ఆర్మీ డివిజనల్ కమాండర్ మేరీ కుమారి అన్నారు. దెందులూరు గ్రామానికి చెందిన పల్లె యోహాను చంద్రహాస దంపతుల కు ఆయన కుమారుడు తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ డైరెక్టర్ పల్లె హర్షవర్ధన్ మనుమడు బెత్తేస్తా గాస్పల్ చర్చి దైవజనులు పాస్టర్ విశాల్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో దెందులూరు గ్రామంలోని సాల్వేషన్ ఆర్మీ చర్చి సాల్వేషన్ ఆర్మీ సమాధుల తోటలో ప్రత్యేక సంస్మరణ సమావేశం జరిగింది. తొలుత వారి చిత్రపటాలకు అతిథులు కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. దెందులూరు ప్రముఖ దైవజనులు సాల్వేషన్ ఆర్మీ కోర్ ఆఫీసర్ ఎం రమణయ్య రిటైడ్ కల్నల్ జోషి .ఏలూరు జిల్లాలో 15 మండలాలకు చెందిన సాల్వేషన్ ఆర్మీ కోర్ ఆఫీసర్లు సంఘస్తులు వారి సేవలను కొనియాడారు. విద్య సామాజిక ఆధ్యాత్మిక సేవా రంగాల్లో పల్లె యోహాను చంద్రహాస దంపతులు వేలాదిమంది విద్యార్థులను మంచి ఉన్నతులుగా తీర్చిదిద్దారని వారి సేవలు చిరస్మరణీయము స్ఫూర్తిదాయకమని కొనియాడారు. దెందులూరులో సాల్వేషన్ ఆర్మీ చర్చి అన్నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చి ఆధ్యాత్మిక అభివృద్ధి పట్ల తన విధానాన్ని చాటుకున్నారన్నారు.ఘనంగా వోలీవియా హోస్నా పుట్టినరోజు వేడుకలు బేతస్త గాస్పెల్ చర్చి హైదరాబాద్ దైవజనులు పాస్టర్ విశాల్ రెండవ కుమార్తె హెూలీవియ హెూస్నా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తొలిత కేకును తాత తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ డైరెక్టర్ పల్లె హర్షవర్ధన్ దంపతులు కుటుంబ సభ్యులు బంధువులు సాల్వేషన్ ఆర్మీ అధికారులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు ఆశీర్వాదాలు తెలియజేశారు.




### ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో

# స్మశానవాటికకు మోక్షం

- ముళ్ల పొదలు,చెత్తా చెదారంతో నిండిన 6వ రోడ్డు స్మశాన వాటిక
- కాలనీలల పర్యటనకు వెళ్లిన సమయంలో ఎమ్మెల్యే దృష్టికి సమస్య
- ఎమ్మెల్యే ఆదేశాలతో స్మశాన వాటికను శుభ్రం చేసిన మున్సిపల్ సిబ్బంది
- సమస్య చెప్పిన వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తున్నారంటూ హర్షం



**అనంతపురం జనవరి 16 నవభూమి** అనంతపురం నగరంలోని 6వ రోడ్డులో ఉన్న స్మశానవాటికకు ఎట్టకేలకు మోక్షం వచ్చింది. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో స్మశానంలో పరిస్థితులు మెరుగుపడ్డాయి. 6వ రోడ్డులో ఉన్న స్మశానవాటికలో ఎక్కడ చూసినా ముళ్ల పొదలు, చెత్తా చెదారంతో నిండిపోయింది. కనీసం అడుగు తీసి అడుగు వేయాలంటేనే ఇబ్బందికర పరిస్థితులు ఉండేవి. ఎవరైనా చనిపోతే ఇక్కడ పూడ్చేందుకు వస్తే ముళ్లు, అధ్వాన్నపరిస్థితులను దాటుకుని వెళ్లాలి. పట్టుమని కనీసం ఐదు నిమిషాలు కూడా ఉండలేని పరిస్థితి ఉండేది. ఈ క్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి పింఛన్ల పంపిణీలో భాగంగా 6వ రోడ్డుకు వచ్చారు. స్మశానవాటిలో ఉన్న పరిస్థితుల గురించి స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఇక్కడ ఎంత అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయన్నది వివరించారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి వెంటనే స్పందించారు. స్మశానవాటికను శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బంది ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది ఎంతో శ్రమించి.. స్మశానవాటికను శుభ్రం చేశారు. గతంకి ఇప్పటికీ పోలిక లేకుండా మొత్తం శుభ్రం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి సమస్య చెప్పిన వెంటనే స్పందించారని పలువురు హర్షం వ్యక్తం చేశారు. 6వ రోడ్డు స్మశాన వాటిక గురించి ఎవరికీ చెప్పినా ఇన్ని రోజులు పట్టించుకోలేదని.. ఎమ్మెల్యే దగ్గుపాటికి ఒక్క మాట చెప్పగానే ఆయన ఇక్కడ శుభ్రం చేయించారని స్థానిక టిడిపి నాయకులు పేర్కొన్నారు.



## సువార్తికులపై గురుతర బాధ్యత ఉంది

### క్రమశిక్షణ ఆధ్యాత్మికత సేవాదయాగుణం తోటి వారికి సహాయపడడమే నిజమైన క్రైస్తవ్యం




**దెందులూరు జనవరి 16 నవభూమి** హైదరాబాద్ బే తస్థ గాస్పల్ చర్చ్ దైవజనులు పాస్టర్ విశాల్ గ్రామ శివారు ప్రాంతాలతో పాటు గిరిజన ప్రాంతాలతో ఆధ్యాత్మిక అభివృద్ధి చేయడం ప్రజల్లో మరింత సేవాభావం నెలకొల్పటం వంటి కృతజ్ఞత దైవజనులపై ఉందని తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ డైరెక్టర్ పల్లె హర్షవర్ధన్. బెతస్థ గాస్పల్ చర్చి దైవజనులు పాస్టర్ పల్లె విశాల్ అన్నారు గురువారం దెందులూరులోని ట్రూ లైట్ చర్చిలో దైవజనుల సమావేశం జరిగింది. దైవజనులు దేవునికి భక్తులకు మధ్య వారధిగా విశిష్టమైన సేవలు అందిస్తున్నారు దైవజనుల సేవలు వెలకట్టలేనివని అన్నారు . ట్రూలైట్ చర్చి పాస్టర్ ప్రసాద్ మండలంలో వివిధ సంఘాల పాస్టర్లు సమావేశంలో పాల్గొన్నారు.

## వైసీపీని వీడి ధర్మతేజ సమక్షంలో టీడీపీలోకి చేరిక



**అనంతపురం జనవరి 16 నవభూమి** వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అభివృద్ధి పరుగులు పెడుతుండడం చూసి ఆకర్షతులై టీడీపీ పార్టీలోకి బ్రహ్మసముద్రం మండలం ముద్దలాపురం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు అయిన బి మణికంఠ, లింగన్న, మారుతి ,గంగన్న తమ కుటుంబాలతో సహా బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ శ్రీరాములు, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు ప్రోత్సాహంతో దేవినేని ధర్మతేజ సమక్షంలో ప్రజావేదికలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు.పార్టీలోకి చేరిన వారికి దేవినేని ధర్మతేజ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు.. టిడిపిలో చేరిన నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా టీడీపీ పార్టీ అండగా ఉంటుందని దేవినేని ధర్మతేజ హామీ ఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకటేశులు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై.పి.రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు..

## ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్..ఎస్సై వెంకటేశ్వర్లు

**వేటపాలెం,జనవరి 16 నవభూమి** వేటపాలెం మండలం రామన్నపేట శివార్లలో గుట్టు చప్పుడు కాకుండా నడుస్తున్న పేకాట స్థావరంపై ఎస్సై వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి గురువారం మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 7 మంది జూదగాళ్లను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారి వద్ద నుండి 3020 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. స్టేషన్ పరిధిలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఎస్ఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు.



## దేశంలోనే సంప్రదాయ

# అతిపెద్ద పండుగ సంక్రాంతి

◆ మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్.యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు శుభాకాంక్షలు తెలిపిన పలువురు





**దెందులూరు జనవరి 16 నవభూమి** దేశంలోనే అత్యధికులు జరుపుకునే సంక్రాంతి పండుగ సంప్రదాయాలకు మానవ విలువలకు కుటుంబ వ్యవస్థ బలహీనమవుతూ మానవ సంబంధాలు తగ్గిపోతున్న ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ కుటుంబ వ్యవస్థ బలోపేతానికి సంప్రదాయ పండుగల ను నిర్వహిస్తూ బంధాలు అనుబంధాలను మన పెద్దల నుంచి మనకిచ్చిన సంప్రదాయాలను గౌరవిస్తూ అందరం కలిసి మెలిసి చక్కగా జీవనం కొనసాగిస్తూ ముందుకు వెళ్లాలని సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలిగి నింపాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. దెందులూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు అన్నారు. దెందులూరు మండలం శ్రీరామవరం. గోపన్నపాలెం గ్రామం తో పాటు పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు టిడిపి జనసేన నాయకులు మిల్లి బాబు మోతుకూరు నానిలకు బొకేను అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గోపన్నపాలెం గ్రామ మాజీ సర్పంచ్ జనసేన నాయకులు కొండేటి హనుమంతు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు కేబుల్ శీను తో పాటు పలువురు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లి బాబు తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు

## పక్షులను రక్షించడానికి 1.40 లక్షల

# మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు

◆ అనంతపురం అనిల్ కుమార్‌ని అభినందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

◆ హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు



**అనంతపురం, జనవరి 16 : నవభూమి** పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళు ఏర్పాటు చేసి హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదు కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనంతపురం అనిల్ కుమార్ పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు చేయగా, యూకే (లండన్)కు చెందిన హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదు కాగా, అందుకు సంబంధించిన సర్టిఫికెట్ ను అందించగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న లను అనంతపురం అనిల్ కుమార్ కలిశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పక్షులను రక్షించడానికి మానవ నిర్మిత గూళ్ళ చేయడం గొప్పదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ అనంతపురం అనిల్ కుమార్ మాట్లాడుతూ అనంతపురం నగరంలో గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు చేశామన్నారు. ఈ విషయమై యూకే (లండన్)కు చెందిన హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ కు గత ఏడాది సెప్టెంబర్ లో దరఖాస్తు చేయగా, ఆ సంస్థ ప్రతినిధులు ఇక్కడికి వచ్చి పరిశీలన చేసి డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ క్రాస్ చెక్ చేసుకుని రికార్డ్స్ నమోదు చేయడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్ ను సంస్థ తాజాగా అందించడం జరిగిందని, ఈరోజు జిల్లా కలెక్టర్ ని కలిసి ఈ విషయం తెలియజేయడం జరగగా జిల్లా కలెక్టర్ అభినందించారని, ఇందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎక్కడా లేని విధంగా సహజ కొబ్బరి కాయతో 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళను ఏర్పాటు చేయడం జరగగా, అందులో 2.50 లక్షల పిచ్చుకలు జన్మించాయని తెలిపారు. అలాగే ప్రతి ఇంటా ఓ చెట్టు, ప్రతి ఇంటిపై మన జెండా అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

## చింతమనేనికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మండల తెలుగు యువత అధ్యక్షులు



**దెందులూరు జనవరి 16 నవభూమి** దేశంలోనే ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా తెలుగుదేశం పార్టీకి క్షేత్రస్థాయిలో కార్యకర్తల బలం ఉందని టిడిపి జనసేన కూటమి అన్ని రకాల ప్రజల అభివృద్ధి సంక్షేమానికి పనిచేస్తుందని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీ బలోపేతమే ప్రత్యేక లక్ష్యంగా అందరూ పార్టీ కోసం పనిచేయాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దెందులూరు మండలం గాలయగూడెం గ్రామానికి చెందిన దెందులూరు మండల తెలుగు యువత అధ్యక్షులు ఆర్కే బోర్వెల్స్ అధినేత ఏనుగు రామకృష్ణ సంక్రాంతి సందర్భంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు బొకే ను అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు

# 4వ తేదీ నుండి గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభం






**దెందులూరు జనవరి 16 నవభూమి** జిల్లాలోనే కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా చల్లని తల్లిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను ఫిబ్రవరి 4వ తేదీ నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి నాలుగో తేదీన ఉత్సవాల సందర్భంగా శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని మంగళవారం నాలుగో తేదీ పసుపుతో అలంకరణ చేయడం జరుగుతుందని ఐదో తేదీ బుధవారం నిమ్మకాయ కుంకుమలతో అర్చన అలంకరణ. గురువారం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని విశేష అలంకరణ చేయడం జరుగుతుందని శుక్రవారం గాజులతో అలంకరణ శనివారం గంధంతో అలంకరణ. ఆదివారం నెమలి పెంఛన్లతో అలంకరణ సోమవారం రకరకాల పూలతో ప్రత్యేక అలంకరణ మంగళవారం గాలాయగూడెం గ్రామ దేవత గ్రామ పుట్టింటి చీరతో అలంకరణ. 12వ తేదీ ఆఖరి రోజు శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లికి రకరకాల కూరగాయలతో ప్రత్యేక అలంకరణతో జరుగుతుందని గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు

# క్రికెట్ టోర్నమెంట్‌లో చింతకుంట జట్టు విజేత

**కోసిగి జనవరి16 నవభూమి** కోసిగి మండల పరిధి లోని చింతకుంట గ్రామం లో సంక్రాంతి పండుగ పర్వదినం పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో చింతకుంట జట్టు విజేత గా నిలిచింది. గురు వారం గ్రామం లో క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో కోసిగి, చింతకుంట గ్రామాల మధ్య హోరాహోరిగా జరిగింది. ఇందులో చింతకుంట జట్టు గెలుపొంది విజేతగా నిలిచింది . మొదటి బహుమతి కింద ఎమ్మెల్యే వై బాల నాగిరెడ్డి రెడ్డి, వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి పి. మురళి మోహన్ రెడ్డి తరుపున రూ. 10,116, రెండవ బహు మతి చింత కుంట ఈరన్న రూ, 5016, మూడవ బహుమతి మాన్వి వెంకటేష్ రూ 3016, నాల్గవ బహుమతి కల్లుకుంట నరసింహులు రూ 2016 గెలుపొందిన జట్టు లకు అందజేశారు, మొదటి బహుమతి చింతకుంట జట్టుకు, రెండవ బహుమతి కోసిగి జట్టుకు, మూడవ బహుమతి చింతకుంట జట్టుకు, నాల్గవ బహుమతి కోసిగి జట్టుకు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో వైస్సార్ సీపీ నాయకులు, ఆర్గనైజర్స్ పాలొగొన్నారు.



# పండుగలు ముగిసేనూ.. వలసలు మొదలాయెనూ

### కోసిగి మండలంలో వలసలు షురూ





**కోసిగి. జనవరి16 నవభూమి** పండుగలు ముగియడంతో కోసిగి మండలంలోని గ్రామాల ప్రజలు ఇక మూట ముళ్ల సర్దుకొని పిల్లపాపాలతో వలస బాట పడుతున్నారు. కోసిగి తోపాటు మండల పరిధిలోని గ్రామాలలో దేవర పండుగలలో పాటు, సంక్రాంతి పండుగ ఉండడంతో ఇప్పటివరకు గ్రామాలలోనే ఉన్న ప్రజలు పండుగలు ముగియడంతో తెలంగాణకు, గుంటూరు కు వలసల నిమిత్తం బయలు దేరారు. గురువారం మండల పరిధిలోని కందుకూరు, గౌడగల్లు గ్రామాలలో ప్రజలు లారీలలో మేరపకాయలు కొయ్యడానికి, పత్తి విడిపించడానికి వెళ్లారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసున్న ఉపాధి పనులు సరిగా జరగక పోవడంతో పాటు ,అవినీతి మయం అవుతుండడంతో చేసేది లేక వలస వెళుతున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ లు మారినా మా బ్రతుకులు ఎన్నడూ మారుతాయో ఆదేవుడికే తెలియాలన్నారు.

# శ్రీ మారెమ్మ అవ్వను దర్శించుకున్న టీడీపీ నాయకులు

### తేనేటి విందుకు హాజరైన మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ సోదరులు ఎన్ రఘునాథ్ రెడ్డి, చూడి ఉలిగయ్య

**కోసిగి. జనవరి16 నవభూమి** మండల కేంద్రమైన కోసిగిలోని కడేపాళ్యం. ఎస్సీ కాలనీలో జరిగిన మారెమ్మ అవ్వ దేవర పండుగ సందర్భంగా గురువారం నాడు తెలుగుదేశం పార్టీ కార్యకర్త సొట్టయ్య ఆహ్వానం మేరకు మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి సోదరులు ఎన్. రఘునాథ్ రెడ్డి మరియు కౌతాళం మండల నాయకులు చూడి ఉలిగయ్య ముత్తు రెడ్డి పల్లెపాడు రామిరెడ్డి నాడిగినేని అయ్యన్న, తాయన్న ,వక్రని వెంకటేష్ చింతలగెని నర్సిరెడ్డి , అలాగే జనసేన రామాంజినేయులు,తదితరులు హజరై మారెమ్మ అవ్వను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి సొట్టయ్య ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# రోడ్లపై ప్రమాదాలను తగ్గించేందుకు వాహన చోదకులకు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల – నవభూమి :** రోడ్లపై ప్రమాదాలను తగ్గించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వాహన చోదకులకు అవగాహన కల్పించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి గురువారం ప్రారంభించారు. ఈ సంధ్బంగా, కలెక్టరు కార్యాలయంలో రహదారి భద్రత కి సంబంధించిన ప్రచార బ్యానర్స్, పోస్టర్స్ ను ఆయన విడుదల చేశారు. రహదారి భద్రతా మాసోత్సవాలు ఈ నెల 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహింపబడతాయని ఆయన వెల్లడించారు. అనుకోకుండా సంభవించే రోడ్డు ప్రమాదాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఇది చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఈ ప్రమాదాల సంఖ్య ను జీరో కు తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని ఆయన కోరారు. రహదారి భద్రత అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి లో రహదారి భద్రత పై అవగాహన పెంచేందుకు గాను రహదారి భద్రతలో అనుబంధ శాఖలు అయిన రవాణా, పోలీస్, రహదారి ఇంజనీరింగ్ మరియు వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వంతో కలసి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి. కె. పరందామ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. విజయమ్మ, డి సి హెచ్ ఎస్ శేషు కుమార్, బాపట్ల డిపో మేనేజర్ బి.శ్రీమన్నారాయణ , రోడ్ సేఫ్టీ ఎన్జీఓ రాజా సాల్మన్ ,రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్ర అండర్ 14 క్రికెట్ టీంలో బాపట్ల విద్యార్థి

### అబ్దుల్ సాద్‌ను అభినందించిన పలువురు క్రీడాకారులు



**బాపట్ల– నవభూమి :** ఆంధ్ర అండర్ 14 క్రికెట్ టీంలో బాపట్ల విద్యార్థి అబ్దుల్ సాద్ ఉన్నెస్‌కు అవకాశం దక్కింది. అండర్ 14 ఆంధ్ర క్రికెట్ టీంలో ఎంపికైన అబ్దుల్ సాద్ ఉన్నెస్‌ను ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు పుర ప్రముఖులు అభినందనలు తెలిపారు. క్రీడా రంగాన మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 స్టేట్ టీంలో బాపట్ల విద్యార్థి అబ్దుల్ సాద్ ఉన్నెస్‌కు అవకాశం దక్కటం అభినందనీయమని బాపట్ల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు రఘునాథ్ అన్నారు. గత నెలలో జరిగిన అండర్ 14 జిల్లా స్థాయి ఎంపికల్లో తొలిసారిగా పాల్గొని గుంటూరు జిల్లా టీంలో ఫాస్ట్ బౌలర్‌గా ఎంపిక ఎంపికయ్యారు. కృష్ణ, చిత్తూరు,నెల్లూరు,విజయనగరం,శ్రీకాకుళం,అనంతపూర్,విశాఖపట్నం జిల్లాలతో జరిగిన పోటీల్లో తన ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు. విద్యార్థి అబ్దుల్ సాద్ వివిధ జిల్లాల్లో జరిగిన క్రికెట్ క్రీడాకారుల ఎంపికలో విశేషమైన ప్రతిభ కనబరిచారు. ఆంధ్ర అండర్ 14 క్రికెట్ టీంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 60 మంది క్రీడాకారుల్లో ఈ బాపట్ల విద్యార్థి స్థానం దక్కించుకున్నాడు. చివరిగా విజయనగరంలో జరిగిన జోనల్ పోటీల్లో 17 మందితో కూడిన ఆంధ్ర అండర్ 14 క్రికెట్ టీం ఎంపిక చేశారు. అందులో అబ్దుల్ సాద్ కూడా ఒకరు కావడం విశేషం. ఈ నెల 27వ తేదీ నుండి ఫిబ్రవరి 18వ తేదీ వరకు పాండిచ్చేరిలో జరిగే రాష్ట్రస్థాయి అండర్ 14 మ్యాచ్‌లో అబ్దుల్ సాద్ పాల్గొనబోతున్నారు. అద్భుతమైన ప్రతిభ కనబరిచిన అబ్దుల్ సాద్‌ను ఉత్తమ క్రీడాకారుడుగా తీర్చిదిద్దటంలో కృషిచేసిన కోచ్ అమీర్‌ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. బాపట్ల ఆర్ట్స్ కళాశాలలో జరిగిన అభినందన సభలో పలువురు క్రీడాకారులు మాట్లాడారు. ఎంతోమంది క్రీడాకారుల కేంద్రంగా ఉన్న బాపట్లలో క్రికెట్ రంగాన రాణించే ప్రతిభగల విద్యార్థుల కోసం వసతులు కల్పించాలని పలువురు క్రీడాకారులు అభిప్రాయపడ్డారు. పూర్తిస్థాయిలో క్రీడాకారులకు సౌకర్యాలు లేకపోవడం వల్ల ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని పేర్కొన్నారు. నేపధ్యంలో ప్రభుత్వం స్పందించి బాపట్లను క్రీడా హబ్‌గా తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బాపట్ల క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రామ్మోహన్,స్టాన్లీ విమల్‌కుమార్,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

## మహనీయుని స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి

## జై భీమ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు సిక్కం జానయ్య



**ఎమ్మిగనూరు, జనవరి 16 – నవభూమి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానానం నేటి తరానికి ఆదర్శప్రయమని జై భీమ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు సిక్కిం జానయ్య అన్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో నందవరం మండలం పూలచింత గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి పరంపొగు సురేష్, ఆధ్వర్యంలో మహా మేధావి న్యాయ కోవిదుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా పూలచింత గ్రామం ఊరి బయట నుంచి ఊరు మొత్తం ర్యాలీగా తిరిగి అంబేద్కర్ విగ్రహం దగ్గరకు వచ్చి జై భీమ్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చిక్కం జానయ్య మరియు మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు, పూలచింత గ్రామ సర్పంచ్ బండ గురుస్వామి, ఎస్సీ సెల్ ఎమ్మిగనూరు నియోజకవర్గం అధ్యక్షులు మద్రి దావీదు, పూలచింత మాజీ సర్పంచ్ లు, రాజశేకర్ లు విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకుంటే భారతదేశమంత చీకటిగా ఉండేదని భారతదేశంలో వెలుగు కోసం కుటుంబాన్ని త్యాగం చేసుకున్నారని కొనియాడారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చలువ వలన ఎంతోమంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసి ఆరాధ్య దైవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారులు అంజి, కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న,జిల్లా కన్వీనర్ గంధాలము మణికుమార్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి చిలకళడోన మాదిగ రత్నం, జిల్లా అధికార ప్రతినిధి సత్యన్న, ఎమ్మిగనూరు నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు అబ్రహం, ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శవాల బుజ్జి బాబు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సత్యానందం, ఎర్రన్న, నందవరం మండల అధ్యక్షులు చింపిరి చిన్న పోతప్ప, నందవరం ఇన్చార్జి శవాల శాంతిరాజు, నందవరం మండలం ప్రధాన కార్యదర్శి పరం పోగు సురేష్, మండల నాయకులు భాస్కర్, నందవరం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పరంపోగు వినోద్ కుమార్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ స్కూల్ చింత గ్రామ అధ్యక్షులు భాస్కర్ ,ఇర్మియ, యువరాజ్, చంటి, దావీదు, ప్రదీప్ ,నర్సింలు, పెద్దిరన్న ,నాగన్న శాంతిరాజు, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## అనంత మిత్ర భూముల రీ సర్వే సమస్యల ఫోన్ఇన్

# కార్యక్రమానికి విశేష స్పందన

- సచివాలయాలలోని మీ సేవలను ప్రతి ఒక్కరైతు వినియోగించుకోవాలి
- జిల్లాకలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



**అనంతపురం, జనవరి 16: నవభూమి** అనంతపురం రేడియో స్టేషన్ లో గురువారం ఉదయం 7:45 గంటల నుంచి 8:15 గంటల వరకు ఆకాశవాణి ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని భూముల రిసర్వే సమస్యల అంశంపై సర్వే శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.రైతులకు సూచనలు, సలహాలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ..సాగు చేస్తున్న రైతులు ,భూమి పొందినటువంటి రైతులు అందరూ మీ సచివాలయ పరిధిలో వివిధ సేవలు ప్రభుత్వం అందుబాటులో పెట్టారని, మీకు ఏ విధమైన సమస్యలున్న సచివాలయాల్లోని మీసేవ ద్వారా అప్లై చేసుకోనీ తద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాడిపత్రి మండలం. యనమకూరు గ్రామం చెందిన నారాయణస్వామి 47 బి సర్వేనెంబర్ కు చెందిన 2.87 సెంట్ల భూమి 1962 నుండి మా తండ్రిగారు ఆధీనంలో ఉండేదని 1995 లో ఉపాధి కోసం బెంగళూరు ప్రాంతాలకు వెళ్లడం జరిగిందని 2014 లో మా భూమిని వేరొకరి పేరు పైన పాస్ బుక్కు చేపించుకోవడం జరిగిందని ఈ విషయం కలెక్టర్ ఆఫీసు నందు గతంలో చాలాసార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని ఇంతవరకు స్పందించలేదని తెలిపారు. డి ఫామ్ పట్టా గతంలో జరిగిన గ్రామ గొడవల్లో పోయిందని, దీనిపై బ్యాంకు నుండి రుణం తీసుకోవడం జరిగిందని రుణం కు సంబంధించిన డాక్యుమెంట్స్ తమ వద్ద ఉన్నాయని దీనికి సరైన పరిష్కారం ఇచ్చే విధంగా చూడాలని కలెక్టర్ గారిని కోరారు. దీనికి సంబంధించి కలెక్టర్ స్పందిస్తూ మీ దగ్గర పట్టా లేని కారణంగా అధికారులు దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేకపోయారని దీనికి సంబంధించి మీ దగ్గర ఉన్నటువంటి ఆధారాలను తీసుకొని వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సందర్భంగా కలెక్టర్ ప్రతి రైతు కూడా భూములకు సంబంధించిన పత్రాలను భద్రపరుచుకునే విధంగా ఉండాలని , కుటుంబ సభ్యులలో మఖమైన వ్యక్తుల ద్వారా భద్రపరచుకునే విధంగా కూడా చూడాలని తెలిపారు.కమ్మదూరు మండలం మల్లెనీ పల్లె నుండి రామాంజనేయులు తమ భూమిని నాగన్న, హనుమంతప్ప ఎకరా భూమిని ఆక్రమించారని మాకు న్యాయం చేసే విధంగా చూడాలని అలాగే పొలం కు వెళ్ళుటకు దారి లేక ఇబ్బంది పడుతున్నామని కూడా పరిష్కరించే విధంగా చూడాలని కలెక్టర్ గారిని కోరారు.ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ మీరు తెలియజేసిన విషయాన్ని ఫోన్ నెంబర్ నమోదు చేయడం జరిగిందని దీనిపై వెంటనే తహసిల్దార్ , ఆర్డీవోలకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం మీ భూమిని ఇప్పించేందుకు కృషి చేస్తామని అలాగే రోడ్డుకు సంబంధించిన విషయాన్ని కూడా తాసిల్దార్ పరిశీలించి నాకు చర్యలు తీసుకుంటారని జిల్లా కలెక్ట తెలిపారు.తాడిపత్రి మండలం నుండి యానాసి రెడ్డి మాట్లాడుతూ దో మ్మల పూడి రెవెన్యూ గ్రామంలో భూమి ఉందని రీ సర్వే నందు 25 సెంట్లు వరకు భూమి తగ్గిందని తెలిపారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మండల్ సర్వేయర్ కానీ తహసిల్దార్ కానీ ఒక దరఖాస్తు చేసుకోవాలని తద్వారా వారు మరల రీ సర్వే చేపట్టడం జరుగుతుందని అలాగే మీ దగ్గర పత్రాలలో ఉన్నటువంటి లెక్కల ప్రకారం మనం అనుభవిస్తున్న భూమిని మీకు ఈ సర్వే ద్వారా చూపెట్టడం జరుగుతుందని తెలిపారు. కావున మీరు రీ సర్వే కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ సర్వే ముఖ్య ఉద్దేశం బ్రిటిష్ వారి కాలంలో దాదాపు 100 సంవత్సరాల క్రితం 1910 నుండి 1925 దాకా చేపట్టిన ప్రక్రియ అని వారు తయారు చేసిన దాఖలాలు గీసిన బొమ్మలు అని, ఇప్పుడు వాటి కి రీ సర్వే ద్వారా ప్రభుత్వం, రైతుల కు సంబంధించిన సరిహద్దులను సరిదిద్దుకొని దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని తెలిపారు.బుక్కరాయసముద్రం మండలం సిద్ధ రామాపురం చెందిన బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ..వెటర్నరీ ఫామ్ కొరకు రైతుల దగ్గర నుండి 76 ఎకరాల భూమిని ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని , దానికి ప్రత్యామ్నాయంగా మొత్తం భూమిని మాకు కేటాయించిందని 65 సంవత్సరాలుగా భూమిని అనుభవిస్తున్నామని దీనికి సంబంధించి ఎటువంటి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వలేదని దీనికి



పరిష్కారం మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ ని కోరారు.దీనికి సమాధానం గా మీరు మీ సేవ ద్వారా పట్టా పాస్ బుక్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని మీరు దరఖాస్తు చేసుకున్న అర్జీని సంబంధిత తాసిల్దార్ కార్యాలయానికి వెళ్తుందని వారు నీకు పట్టాదార్ పాస్ బుక్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సందర్భంగా జిల్లాలోని రైతులందరికీ సచివాలయాల్లో వివిధ రకాల సేవలు ఉన్నాయని నమోదు చేసుకున్న దరఖాస్తుకు సంబంధించి రసీదు ఇవ్వడం జరుగుతుందని ఆ రసీదును మీ వద్ద ఉంచుకొని మీరు పెట్టిన అర్జీకి ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చని అన్నారు. కావున జిల్లాలోని ప్రతి ఒక రైతు సచివాలయాలలోని మీ సేవ ద్వారా వివిధ రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని నిన్ను సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని అన్నారు.ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల రైతుల, ప్రజల నుండి 12 ఫోన్ కాల్స్ స్వీకరించి వారి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా చూడాలని ఏ రైతు భూ సమస్యలతో ఇబ్బంది పడకుండా అధికారులంతా కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సర్వే, రెవెన్యూ శాఖ అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్వే ఏడి రూప్ల నాయక్, డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, డైరెక్టర్ ఆకాశవాణి అనంతపురం నాగేశ్వరరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అద్దంకి సీఐగా బాధ్యతలు స్వీకరణ

**అద్దంకి, జనవరి 16 నవభూమి** అద్దంకి సర్కిల్ సీఐ గా సుబ్బరాజు గురువారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు సీఐగా పనిచేసిన కృష్ణయ్య గుంటూరు రేంజ్ ఆఫీసుకు బదిలీ అయ్యారు. సుబ్బరాజు గతంలో అద్దంకి ఎస్సైగా పనిచేశారు. ఈ మేరకు ఆయన నెల్లూరు నుండి సిఐ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై ఖాదర్ బాషా, పోలీస్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని సిఐ సుబ్బరాజు తెలియజేశారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తానని సీఐ సుబ్బరాజు చెప్పారు.



## ఎన్టీఆర్ నా జీవితంలో అంతర్భాగం: మహమ్మద్ షరీఫ్



**యద్దనపూడి, – నవభూమి :** ఎన్టీఆర్ నా జీవితంలో అంతర్భాగమని ఆ మహానుభావునితో రాజకీయంగా కలిసి పనిచేయడం నా అదృష్టం.. పైసా ఖర్చు చేయకుండా టీడీపీ నాకు పెద్ద పదవులు ఇచ్చిందని అదీ ఆ పార్టీ గొప్పతనమని రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారులు జనాబ్ మహమ్మద్ షరీఫ్ గుర్తుకు తెచ్చుకున్నారు. యద్దనపూడి మండలం అనంతవరం గ్రామంలో బుధవారం రాత్రి ఎన్టీఆర్ కళాపరిషత్ తృతీయ ఉభయ తెలుగురాష్ట్రాల నాటిక పోటీలను జనాబ్ మహమ్మద్ షరీఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు కళాపరిషత్ అధ్యక్షుడు గుదే పాండురంగారావు అధ్యక్షత వహించారు. అతిథులుగా జేఏసీ కన్వీనర్ పువ్వాడ సుధాకర్, మారెళ్ల వంశీ పాల్గొన్నారు. ఈ సభలో షరీఫను కళాపరిషత్ సభ్యులు ఆధ్వర్యంలో మారెళ్లవంశీ శాలువా కప్పి సత్కరించారు. అమరావతి మహిళా రైతులు, పువ్వాడ సుధాకర్, కందిమళ్ల సాంబశివరావుతో పాటు పలువురు గ్రామస్థులు షరీఫను సత్కరించారు. తరువాత షరీఫ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా తెలుగుజాతి గౌరవాన్ని,ఔన్నత్యాన్ని,ప్రతిష్టను చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.ఆకట్టుకున్న నాటికలు ఎన్టీఆర్ కళాపరిషత్ నాటికపోటీలలో తొలుత విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారిచే స్వేచ్ఛ నాటికను ప్రదర్శించారు. వ్యక్తుల జీవితాలలో వారి జీవనవిధానాలలో స్వేచ్ఛ అనేది నిర్ణయాత్మక నియంత్రణ, సంరక్షణతో కూడుకున్న స్వచ్ఛతగా ఉండాలని, మితిమీరిన స్వేచ్ఛ తెగిన గాలిపటం లాంటిదనే సందేశంతో ప్రదర్శించిన స్వేచ్ఛ నాటిక ప్రేక్షకులను ఆకట్టుకున్నది. తరువాత న్యూస్టార్ మోడరన్ థియేటర్ ఆర్ట్స్ విజయవాడ వారు ప్రదర్శించిన ఐ ఏట్ ఇండి యా నాటిక ప్రేక్షకులను ఆలోచింపచేసింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడుదశాబ్దాలు అయినా పేదవారు పేదగానే ఉన్నారని, రాజకీయనాయకులు మాత్రమే ధనవంతులుగా ఎదిగారనే, కడుపుమండిన పేదవారు ఆలోచనాధోరణిని ఇతివృత్తంగా నాటికను ప్రదర్శించారు. చివరగా శ్రీసద్గురు కళాసమితి గుంటూరు వారు కమనీయం నాటికను ప్రదర్శించారు. కళాకారుడు తన వారసత్వాన్ని మరో కళాకారునికి అందిస్తున్నట్లే, కళా హృదయులు కూడా తమ కళాభిమానాన్ని భావితరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో నా టిక ప్రదర్శన సాగింది. కళారూపాలు ప్రదర్శించే చోటికే ప్రేక్షకులు రావాలనే సందేశంతో నాటిక ముగుస్తుంది. గు రువారం నాటిక ప్రదర్శ కొనసాగనుంది.

## ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరం

**చీరాల, – నవభూమి :** ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని ఈపురుపాలెం పద్మనా?భునిపేటలో బుధవారం రాత్రి భద్రాతి సమేత భావనరుషి స్వామి తిరుణాళ్ల, చీరాల పాపరాజుతోటలోని శ్రీ కృష్ణ గోశాలలో జరిగిన ప్రత్యేక పూజల్లో, తెల్ల గాంధీ బొమ్మ సమీపంలో భద్రావతీ సమేత భావనారుషి స్వామి తిరుణాల్లలో కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే కొండయ్యను అర్చకులు స్వాగతం పలికి, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. గ్రామస్థులు, భక్తులు పలు అంశాలను కొండయ్య దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# సామాజిక సేవలో నేను సైతం

- అంబేద్కర్ విజ్ఞాన వికాస కేంద్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరుతూ విజ్ఞప్తి
- సంఘమిత్ర సేవ సొసైటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు






**బాపట్ల – నవభూమి :** సామాజిక సేవలో నేను సైతం కృషి చేస్తానని తన వంతు సమాజానికి సేవ చేస్తున్నాడు.విద్యావంతుడు అయిన ఓ యువకుడు.తనకున్న దానిలోనే కొందరికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అనాధాలకు సేవ చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు.యువకులను ప్రోత్సహిస్తూ :తన తోటి యువకులను తన సేవా కార్యక్రమాల్లో పాలి బాగస్తులను చేస్తూ చెడు మార్గాలలో నడవకుండా సేవా మార్గం వైపు నడిపిస్తున్నాడు.యువతకు క్రీడాపోటీలు నిర్వహిస్తూ క్రీడా దుస్తులు బహుకరిస్తూ వారిలో క్రీడా స్ఫూర్తి ని పెంపొందిస్తున్నాడు తమ గ్రామంలో సమస్యలు తామే పరిష్కరించుకునే దిశగా తమ తోటి వారిని ఐక్యం చేసుకుంటూ ముందుకు వెళుతున్నారు.రోల్ మోడల్గా యువతకు మార్గ నిర్దేశనం :చదువుకున్న యువకులకు కాంపిటిటివ్ ఎగ్జామ్స్కి ప్రిపేర్ అయ్యేవిధంగా మార్గనిర్దేశనం చేస్తూ యువతకు రోల్ మోడల్గా నిలుస్తున్నాడు.తమ గ్రామ సమస్యలు తామే పరిష్కరించుకుంటాం :ఇప్పటికే తమ గ్రామ సమస్యలు తామే పరిష్కరించుకునే విధంగా యువతలో ఆలోచనలు రేకెత్తిస్తూ ముందుకు సాగుతున్నారు.విద్య తోనే ఉన్నత స్థానాలకు చెరగలమని తమ ప్రాంతంలో వున్న బడుగు బలహీన వర్గాల ప్రజలు కు మేలు జరగాలంటే తమ గ్రామంలో సామాజిక భవనం కావాలని గత ఐదేళు ్లగా అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. అన్యాక్రాంతమైన అసైన్డ్ భూమి కేటాయించాలని వినతి :గతంలో తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడు తమ గ్రామంలో సామాజిక భవనం అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని గ్రామ యువతని కూడగట్టుకొని పంచాయతీలో తీర్మానం చేయించుకున్నారు.అయితే అధికారం మారడంతో గత ఐదేళ్ళ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చెయ్యడం తప్ప సమస్య పరిష్కారం కాలేదు.కూటమి ప్రభుత్వంలో స్థల కేటాయింపు జరుగుతుందని కోరిక :సామాజిక సేవలో తమ వంతు కృషి చేస్తున్నప్పటికీ యువతకు ఉద్యోగావకాశాలపై అవగాహన కల్పించాలన్న,యువతను కూడగట్టి స్పోర్ట్స్ కార్యక్రమాలు పెట్టాలన్న కనీసం సామాజిక భవనం లేని దుస్థితిలో వున్నామని అన్యాక్రాంతమైన అసైన్డ్ భూమి ఎవరో ఒక దురాక్రమణ దరుల్కెన భూస్వామి దగ్గర వుండడం కంటే బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలు నివాసం వుండే ప్రాంతంలో తమకు కేటాయిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేసుకుంటామని అంటున్నారు అక్కడి యువకులు.అందంగా పాఠశాల : రంగారావుపేటలోని ఎంపిపి పాఠశాలపై సంఘమిత్ర సేవ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ నేతల బొమ్మలు వేయించి అందంగా చేశామని ,యువతను సన్మార్గంలో వున్నప్పటికీ పోటీ పరీక్షలకు సిద్ధం అవ్వాలంటే చీరాల వరకు వెళ్ళవలసి వస్తుందని అధికారులు తక్షణమే స్పందించి స్థల కేటాయింపు చెయ్యాలని కోరారు.సమాజ సేవలో అహరహం కృషి :సమాజసేవలో తమ వంతు కృషి చేస్తున్నామని,ప్రభుత్వం నుండి ఏ విధమైన సహాయ సహకారాలు లేకపోయినా మిత్రబృందంతో అన్నార్తులకు, దీణార్థులకు అన్న,వస్త్ర దానాలు చేస్తున్నామని,కేవలం అన్న,వస్త్ర దానాలే కాక విద్యాదానంపై కూడా దృష్టి సారించి తనకున్న పరిచయస్తులను కూడా మానవసేవ వైపు అడుగులు వేసేందుకు కృషి చేస్తున్నాం కానీ అధికారుల నుంచి స్పందన కరువైందని అధికారులు సత్వరమే స్పందించి అంబేద్కర్ విజ్ఞాన వికాస కేంద్రం ఏర్పాటుకు స్థలం కేటాయిస్తే సమాజ సేవలో సంఘమిత్ర సేవా సొసైటీ రాబోయే రోజులలో న్యాయ పరమైన సహాయ సహకారాలు అందించటానికి సమాయత్తం అవుతుందని సంఘమిత్ర సేవ సొసైటీ అధ్యక్షులు గుమ్మడి సూర్య ప్రకాష్ తెలియజేశారు.ప్రజా వేదిక





వ్యవస్థాపక అధ్యక్షుడు టీడీపి సీనియర్ నాయకులు సేవ కార్యక్రమాలలో తన వంతు సహకారం : ఏసు రత్నం సంఘమిత్ర సేవ సొసైటీ ఆధ్వర్యంలో చేస్తున్న పలు సేవ కార్యక్రమాలు తన దృష్టిలో వున్నాయని,వారు అంబేద్కర్ విజ్ఞాన వికాస కేంద్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరుతున్నారు ఈ విషయమై చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య దృష్టికి తీసుకెళ్లి సేవ కార్యక్రమాలలో తన వంతు సహకారం అందిస్తానని గుమ్మడి ఏసు రత్నం అన్నారు.స్థలం కేటాయించేలా చేలా కృషి చేస్తా : శివరామ ప్రసాద్ సంఘమిత్ర సేవ సొసైటీ ఆధ్వర్యంలో చేస్తున్న పలు సేవ కార్యక్రమాలు అభినందనీయమని,వారు స్థలం కోసం పోరాడుతున్నారు.ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే మాలకొండయ్య సహకారంతో కేటాయించేలా చేలా కృషి చేస్తామని జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ అన్నారు.%–% అధికారులు ముందుకు రావాలి : చంద్రం తమ గ్రామం ఏర్పడి సుమారు డెబ్బై ఏళ్లు అయినప్పటికీ కనీసం సామాజిక భవనం లేదని నేడు గ్రామంలో సామాజిక కార్యక్రమాలు చేస్తున్నప్పటి ఉన్నత లక్ష్యాలు నెరవేరాలంటే అధికారులు ముందుకు రావాలని రంగారావుపేట గ్రామ పెద్ద గుమ్మడి చంద్రం అన్నారు.స్థల కేటాయింపు చెయ్యాలి : సూర్య ప్రకాష్ ఉన్నత లక్ష్యంతో స్థల కేటాయింపు చెయ్యాలని కోరుతున్నామని కూటమి ప్రభుత్వంలోనైన అంబేద్కర్ విజ్ఞాన వికాస కేంద్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని పాలకులను అధికారులను కోరుతున్నామని సంఘమిత్ర సేవ సొసైటీ అధ్యక్షులు గుమ్మడి సూర్య ప్రకాష్ విజ్ఞప్తి చేశారు.

## నూతన సిఐను కలిసిన మణికేశ్వరం తెదేపా నేతలు

**అద్దంకి, జనవరి 16 నవభూమి** అద్దంకి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఆరాధ్యుల సుబ్బరాజు ను అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామ తెదేపా నేతలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, మాజీ కో ఆప్షన్ బడావలి, మోషే, మౌలాలి,మాథ్యూస్, బుల్లయ్య, యేసురత్నం, పాంటింగ్, సుధాకర్ రెడ్డి, హుస్సేన్, తదితరులు ఉన్నారు.

